డియరు ఫేలయ్యాను. ఆతర్వాత ఇక లాభం లేదు, శ్రమించి సుఖిద్దామని విద్యారంగంలోకి దూరాను.

*   *   *

'ఇదీ నాకథ.'

"ఆ అమ్మాయి మళ్ళీ కనిపించ లేదా నీకు ?"

"కనిపించకేం, కనిపించింది. ఈ మధ్యే" అన్నాను.

"మరి చెప్పు చెప్పు" నారాయణ.

"ఫైనలియరు ప్యాసవగానే అలా తిరుపతివెళ్ళి గుండు చేసుకుని తిరిగి వస్తూంటే బెజవాడలో కనిపించింది."

నన్ను చూస్తూనే గుర్తుపట్టింది. నేనే గుర్తుపట్ట లేకపోయాను. తనసంగతి చెప్పింది– ముగ్గురు పిల్లలని, వారికి విశాఖపట్నంలో ఏదో కంపెనీలో ఉద్యోగమని, సంసారం చాలా సాఫీగా సాగిపోతోందని.

'అది సరే రాజూ నువ్వేం చేస్తున్నావు ? ఎక్కడుంటున్నావు ? పెళ్ళయిందా' అంటూ అడిగింది.

'ఆగాగు చెబుతాను మెల్లిగా. నేను బి. యస్సీ.తో రెండేళ్ళు కుస్తీ పట్టి చదువు మానేశాను. ప్రస్తుతం హైదరాబాద్‌లో టీచరుగా పని చేస్తున్నాను. చాలీచాలని జీతం. చూస్తూ చూస్తూ మరో నిండు ప్రాణిని ఈ ఊబిలోకి దింపలేక పెళ్ళి చేసుకోలేదు" అన్నాను.

"మాశావారాజూ? ఆరోజే నేను కూడా ప్రేమ, ప్రేమంటూ పిచ్చిగా కలవరిస్తే నాగతిఏమయ్యేది? అమ్మో తలుచుకోటానికే భయంకరంగా ఉండేది. ఈ స్వర్గం ఎక్కడ? అమ్మో నువ్వు చెప్పిన ఆ ఊబి ఎక్కడ?'

"అదిసరే. మీ వారెక్కడ?" అన్నాను.

"ఇప్పుడే కాఫీ పత్రావటానికి వెళ్ళారు, వస్తారుండు. పరిచయం చేస్తాను.'

"అబ్బే టైమయి పోయింది" అంటూ పరిగెత్తి కెళ్ళాను రైల్లోకి.

*   *   *

"రాజలక్ష్మి అంత స్వార్థంతో అప్పుడు నన్ను కాదన్నందుకు నేను ఎంతో బాధ పడుతున్నా నిప్పటికీ."

"ఐతే నువ్విప్పుడు డాక్టర్ గోవిందరాజు యం. బి. బి. యస్. అని ఆ అమ్మాయికి తెలీదన్నమాట" నారాయణ అన్నాడు.

"తెలీదు."

"అట్లా టీచర్నని అబద్ధం ఎందుకు చెప్పావు?"

"ఆ అబద్ధం చెప్పకపోతే ఈ భయంకరమైన నిజం తెలిసేది కాదు కదా?"అన్నాను, అంతకంటే ఏమనాలో తెలీక.

***

హైటెక్ సైన్సెస్

ఎన్. ఆర్. నంది

అనగా అనగా ఓ హైదరాబాద్ నగరం. అందులో హిమాయత్ నగర్, బంజారా హిల్సో, పంజగుట్టో–ఒక ప్రాంతం. ఆ ప్రాంతంలో ఒక పెద్ద మేడ! ఆ మేడ దిగువన ప్రహరీగోడ కానుకొని ఒక చిన్న గూడు.

ఆ మేడలో మాధవి వుంటోంది.

ఈ గూటిలో మల్లయ్య వుంటున్నాడు.

మాధవి వయస్సుని క్రీమ్స్, పౌడర్లూ కప్పేస్తుంటాయి.

మల్లయ్య నల్లని ముఖాన్ని వయస్సు విప్పేస్తూ వుంటుంది.

మాధవికి పదేళ్ళక్రితం బి. ఎస్ సి ప్యాసయిన అయిదేళ్ళ తర్వాత పెళ్ళయిపోయింది.

మల్లయ్యకు, స్కూల్ ఫైనల్ ప్యాసయ్యి పదేళ్ళయినా యింకా పెళ్ళికాలేదు.

మాధవికి అట్నుంచీ యిట్నుంచీ కూడా బాగా డబ్బొచ్చింది.దాదాపు రెండొందల చీరలూ, ఏడువారాల నగలూ ఆవిడకుంటే, మల్లయ్యకు ఎట్నుంచీ డబ్బు రాకపోగా అన్ని వేపుల్నుంచీ పీక్కుతినే జనాభా హెచ్చుగా వుంది.

ఆమె జరీ అంచు ఊదాగంగు షిఫాన్ చీర కట్టుకున్న రోజున, మల్లయ్య లిబర్టీ డిస్లాన్ షర్టూ, టెర్రీవూల్ ఫాంటూ వేసుకుంటే బావుంటుందనుకొని, ఇక్ష్వాకుల నాటి ట్రంకు పెట్టెనించి అరవయ్యో నంబరు నూలుబట్టలు వేసుకుని పోయేవాడు.

ఆమె ఫియట్‌లో సాయంకాలం రిట్జ్‌కి (కామోసు) వెళ్ళేది.

ఈయన కాళ్ళమీద, బస్సు రద్దీకి జడిసి, ఇంటికి వచ్చేవాడు

అతను నెలకి ముప్పై యిచ్చి వుంటున్న ఆ గోడపక్క గూడు ఆ మేడ కల మాధవిదే. హైదరాబాద్‌లో కొందరు పెద్దవాళ్ళు, వాళ్ళ లంకంత కొంపలకు చుట్టూ అయిదారు పిచిక గూళ్ళ లాంటి ఔట్ హౌస్‌లు కడతారు. అందులో ఒకటి అరా సర్వెంట్లు కిస్తారు. మిగతావి హైదరాబాద్‌కి కొత్తగా ఉద్యోగాలకు కొట్టుకొచ్చిన జనాభాకు యిస్తూవుంటారు. ఈ జనాభా చాలమటుకు బ్రహ్మచార్లూ, బ్రహ్మచారుల్లాంటి సంసార్లూనూ ఇలాంటి జనాభా నించి ఆ పెద్ద మేడకు నెలకు ముప్పై నించి ఏభై వరకూ గూడు

ఒక్కింటికి అద్దెరావడమే కాకుండా, ఆ మేడకి ఈ గూళ్ళల్లోవున్న మనుషులు ఆల్సేషియన్లలా కాపలాగా పనికొస్తారు కూడాను. ఇలాంటి ఆల్సేషియన్లనించి పెద్ద మేడకు మొత్తం నెలకి రెండు మూడొందలు దక్షిణ వస్తూవుంటుంది. అలా వచ్చే దక్షిణ తన కారు పెట్రోలు కన్నా వస్తుందని మాధవి అనుకునేదేమో మనకి తెలీదు.

మల్లయ్యను మొదట్లో ఆ మేడకు పరిచయం చేసింది బుల్లెయ్య అనే పెద్ద మనిషి. బుల్లెయ్యకూడా వొకానొకప్పుడు మాధవి మేడకింది గోడ పక్క గూడులోనే వుండేవాడు. సచివాలయంలో ఎప్పుడో ఎల్. డి. సి. గా చేరి యు. డి. సి అయి, పై గాడి రికమండేషన్, వెనుక బడిన తరగతుల వాళ్ళ హక్కుతో ముందుకొచ్చి సూపర్నెంటయి మలక్‌పేటలో గవర్నమెంట్ ఇల్లు దొరికాక, సగం వాటా ఒక స్టెనోగ్రాఫర్ అమ్మాయికిచ్చి తను మాధవి గూడు వదిలేస్తూ, అది మల్లయ్యకు చూపిస్తూ "అబ్బాయ్! ఈ గదిని స్వర్గంలా చూసుకొని జాగ్రత్తగా వుండు. ఈ నగరంలో కొంప దొరకదు – మినిస్టరయితే తప్ప. నువ్వు మినిస్టరివీకాదు, వెనకబడిన తరగతులవాడివీ కాదు. కాబట్టి దీంతోనే సరిపెట్టుకో అద్దె ముప్పై. అద్దెమాట కేంగానీ, ఈ యింటి యజమానురాలు–మాధవీలతాదేవి–మహాగొప్ప అందగత్తెలే! ఈ గూడులో వెల్లకిలా పడుకుని పైకి చూస్తే, ఆ కిటికీలోనించి ఆమె అటూ యిటూ తిరుగుతూ కనిపిస్తుంది అప్సరసలా! రాత్రిళ్లు మాత్రం చూడకు ఝడుసుకుని జెంగెట్టుకుంటావ్" అని ఆ గూడులో మల్లయ్యనిదింపి బుల్లెయ్య చక్కాపోయాడు.

బులెయ్య చెప్పిన అప్సరసను చూడాలని మొదటిరోజునే మల్లయ్య మహా యిదైపోయాడు. రోజంతా కాపేసి కిటికీవేపు చూశాడు. ఆమె కనిపించలేదు. రాత్రి పన్నెండు వరకూ చూశాడు. అప్పుడూ కనిపించలేదు. ఆ మర్నాడూ, ఆ వలిమర్నాడూ చూసిచూసి విసుగెత్తిపోయి, బుల్లెయ్య తనని ఏడిపించడానికలా అన్నాడేమో అని, అతన్ని నాలుగుసార్లు తిట్టుకొని మళ్ళా మూడు రోజులు నాలుగు నిద్రలు చేశాడు. ఐదో రోజు అర్థరాత్రి మాగన్ను పడుతూవుంటే ఎక్కణ్ణుంచో పెద్దనవ్వులు వినిపించాయి. గప్పునలేచి చెవులు రిక్కించి విన్నాడు. నవ్వులు పైనించే వస్తున్నాయి. ఒక నవ్వులు కాదు: రెండు నవ్వులు. ఆ సన్నగా వినిపించేది నవలామణిది. మోటుగా వినిపించే మాటలు మగ మహారాజువి. పైకిచూశాడు. కిటికీలో ఒక అమ్మాయి కనిపించింది. రెండు జడలున్నాయి. నిండుగా నవ్వుతోంది. ఆకుపచ్చని

టెరికాన్ జాకెట్టు. దాని తాలూకు గుండ్ర భుజాలు. కాని రెండో భుజంమీద వుండాల్సిన పైట కనిపించక ఉలిక్కిపడ్డాడు. ఆమె నవ్వుతూనే కళ్ళు పక్కకి తిప్పి మాటాడుతోంది. ఆమె జాకెట్ బటన్స్ విప్పింది. మల్లయ్య నిజంగానే జడుసుకుని తలుపులు దగ్గరకు వేసేసుకుని సందులోంచి పైకి చూస్తున్నాడు. నగ్నంగా వున్న ఆమె నాభి పై భాగమంతా పాల మీగడలా ఎత్తుపల్లాల్లో నిగనిగ లాడుతూ కనిపిస్తోంది "పరాయి స్త్రీ బట్టలు మార్చుకుంటూంటే అలా తలుపు సందుల్లోంచి చూడొచ్చురా ఇడియట్" అని మల్లయ్యలోని మల్లయ్య జెల్లకొట్టాడు. ఉలిక్కిపడి "అవును సుమా" అని తప్పుకున్నాడు.

కాని పడుకున్న మల్లయ్యలోని

మరో ఆసామి మల్లయ్యను బలవంతంచేసి లేపాడు.

మళ్ళీ మల్లయ్య తలుపు సందులోనించి చూశాడు. ఆవిడిప్పుడు తెల్లని సిల్కు నైట్ గౌన్ వేసుకుంది. గౌను ఎక్కడుందో, ఆవిడ తెల్లటి చర్మం ఎక్కడుందో తెలుసుకోవడం ఒక పరీక్షయింది మల్లయ్యకు. ఆమె మళ్ళీ వెనక్కి తిరిగి నవ్వింది. రెండు చేతులూ చాచింది. ఆ చాచిన చేతుల్లోకి వెనకనున్న మగవాడు లిప్తపాటులో వచ్చి వాలిపోయి, అచ్చు ఇంగ్లీషు సినిమా లాంటి సెన్సార్ కాని ఎంగిలి ముద్దు పెట్టుకున్నాడు.

మల్లయ్య నోట్లోని నాలిక పెదవుల్ని పీల్చుకుంటూ బయటకొచ్చి ఆత్రంగా ఆశగా రెండు పెదవుల్నీ తట్టి తడిచేసి, ఆనక గుటకలేస్తూ లోపలికి పోయింది. మల్లయ్య హుషారెక్కువ అవడంతో రక్తం కాళ్ళల్లోకి పరుగులు తీసి గుండెకు పని కల్పించింది. నెక్స్ట్ సీన్ కోసం కళ్లు పెద్దవి చేశాడు గాని పైన లైటారిపోయింది. రాత్రంతా జాగరం చేశాడు నిద్రరాక, ఊపిరాడక.

ఉదయమే కిటికీవేపు చూశాడు. ఎవరూ కనిపించలేదు. ఏమీ వినిపించలేదు తొమ్మిదిన్నర వరకూ పిచ్చెక్కినట్టు చూశాడు—ఫ్లోరసెంట్ లైట్ వెలుతుర్లో కాకుండా నేచురల్ లైట్ లో ఆమె ముఖం చూడాలని! ఆమె చాలా చాలా చాలా అందగత్తె అయివుండాలి. శ్రీరామచంద్రుడు ఏనాడో వంచిన వారి విల్లు లాంటి వాతెరా, అంజన రేఖతో విలసిల్లే వాల్గనులూ, కొంటెగా వెక్కిరించే కొనదేరిన నాసిక, ఇవిగాక ఒక్క సెకన్లో కనిపించి మాయమైన వక్షస్థలి—మల్లయ్య మరీ మరీ తలచుకుని ఏడ్చాడు. అలాంటి సౌందర్య రాశిని పెళ్ళాడిన పురుషుడి జన్మ చరితార్థం కదా అనుకున్నాడు. ఈ మధ్య హైదరాబాద్ అమ్మాయిల పాపిడి కాస్త కుడివేపుకి జరిగిపోతోంది. కాని ఈ కమలాంగి మధ్య పాపిడి తీసి రెండు జడలు వేసింది. అందువల్ల బహుశః ఈమె హైదరాబాద్ హేమాంగి కాదేమో అనుకుని... అంతే అనుకుని వూరుకున్నాడు.

ఒకనాడు మల్లయ్యకు ఇంటిదగ్గర నుంచి తల్లి వుత్తరంరాసింది: 'ఇంకెంత కాలం అలా ఒంటరిగా వుంటావురా నాయనా! నీకు పెళ్ళిచేసెయ్యమని అంతా ఘట్టిగా పట్టుబడుతున్నారు. ఇహ లాభం లేదు పెళ్ళిచేసుకోరా' అని రాసింది.

ఆ వుత్తరం వెనకాలే మల్లయ్య తమ్ముడు రాసిన మరో ఉత్తరం కూడా వచ్చింది 'ఒరే అన్నయ్యా—మల్లయ్యా! నా మాట విన్నా: చిన్నాణ్ణో పెద్దాణ్ణో చెబుతున్నాను, పెళ్లాడేసెయ్. మా కాబోయే వదినగార్ని కూడా చూసొచ్చేశాం. మన దొడ్లో కాసే మల్లెపూవులా ఎంచక్కా వుందిరా. హైదరాబాద్ అమ్మాయిల్లా కుడిపాపిడి తీయదు. గుంటూరు అమ్మాయిల్లా రెండు జళ్ళేసుకుంటుంది. పి.యు.సి. చదువుకొంది. పేరు అరుణ. నువ్వీ సంబంధానికి ఒప్పుకోకపోతే స్వర్గంలో ఇంద్రుడు మహా డేంజరస్ మనిషి అట' అని రాశాడు.

మల్లయ్యకు నోరూరింది. ఆ ఉత్తరాన్ని గబగబ మేడమీదికి తీసుకెళ్ళి మాధవీలతతో "మాధవ్వొదినా! నా కాబోయే భార్య అచ్చు నీలా వుంటుందట. మధ్య పాపిడీ అదీ, రెండు జళ్ళూ అవీ, మల్లెపూలూ అవీ—చాలా బావుంటుందని రాశారు. పెళ్ళాడతాను. ఏవంటావ్?' అనాలనుకున్నాడు.

ఈ మధ్యలో మళ్ళా రాత్రిళ్ళు రోజూ—అడపా దడపా—మల్లయ్య చూపించిందే చూపించిన తెలుగు సినిమా లవ్ సీన్లా కిటికీలోనించి మాధవినీ, మగరాయుణ్ణీ చూసి చూసి తన కాబోయే భార్య అరుణని తలచుకుంటూ గుండెలమీద పుస్తకం పెట్టుకుని నిద్రపోయేవాడు.

మరోనాడు తల్లి దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది: ఈ నెల కాస్త డబ్బు హెచ్చుపంపించమని రాసింది. హుషార్లో మాధవిని తలచుకొంటూ, అరుణను వూహించుకొంటూ జీతం అందగానే వంద రూపాయలు ఎం. ఓ. తల్లికి పంపించాడు. మర్నాడు అద్దెల వసూల్రాయుడొచ్చి అద్దె అడిగితే "ఈ నెల కాస్త పనిపడింది. మాధవీలత గారితో చెప్పు" అన్చెప్పాడు. అన్చెప్పినట్టే అద్దెల వసూల్రాయుడు మాధవితో చెప్పాడు. చెప్పగానే మాధవి మండిపడి పిల్చుకురా అంది.

వాడెళ్ళి మల్లయ్యను పిల్చుకొచ్చాడు.

'ఏవఁయ్యా?' అంది ఇంగ్లీషులో. (ఏవఁయ్యా అని ఇంగ్లీషులో ఎలా అంటారో మల్లయ్యకు తెలీదు. బహుశః "వాట్ ఫాదర్?' అనుండొచ్చనుకున్నాడేమో) అలా ఆమె 'వాట్ ఫాదర్' అనడంతో మల్లయ్య మెల్లగా రీజన్ చెప్పబోయాడు. చెబుతూ ఓ క్షణం ఆగి ఆమెను పైనించి కిందకి ఓ సారి చూసేశాడు. మధ్యపాపిడి అనుకున్నాడుగాని కుడిపాపిడే. అయితే హైదరాబాద్ అమ్మాయే అనుకున్నాడు. అప్పుడామె పౌడరు రాసుకొని వుంది. అదేం పౌడరయి వుండనోపు అనుకుంటూ "అవునండీ' అన్నాడు. అంటంతో మాధవి మంటులా మండిపడింది. పడి, రేపు యిల్లు ఖాళీచేసి పొమ్మంది. ఇల్లు ఖాళీ చేసేస్తే ఏమైపోవాలి, అని అమ్మబాబో అనుకుంటూ 'అదేవిఁటి మాధవ్వొదినా!' అనాలనుకొని అన్లేక 'సరే రేపు ఎలా అయినా యిచ్చేస్తాను సార్!' అనుకొంటూ (ఆవిడ సెక్స్ ఫెయిర్ సెక్స్ అని

జీవన్ టోన్ రిజిస్టర్డు నెం. 218726



పత్రికలలో ప్రకటన చేసిన ఔషధాలను సేవించి, ఫలితాలను పొందనివారు అనేకులున్నారు. కాని జీవన్ టోన్‌ను కొనుక్కుని దానిని ఉపయోగించి ప్రయోజనంపొందరండి. జీవన్ టోన్ కేవలం వనస్పతి కొవ్వునుంచి తయారుచేయబడినది. జంతువుల కొవ్వు చేరుటవల్లనే యీ అనుకోనటువంటి బలిష్టతకు కారణమని కొందరనుకొందురు. కాని అది యిందు చేరలేదు.

జీవన్ టోన్ గుణములు:

ఎంత మంచి ఆహారము తిన్నా ఎముకల పోగువలె, బలహీనంగా ఉండేవారు కొంతమంది ఉన్నారు. అట్టి వారికి జీవన్ టోన్ మంచిబలాన్ని, లావును, బరువును ఇస్తుంది. ఆకలి లేనివారికిమంచి జీర్ణశక్తినిస్తుంది. ఇది బలహీనత, కాళ్ళు చేతులు తేలిపోవుట, తల తిరుగుడు, రక్తహీనతను పోగొట్టి, పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, పుష్టిని ఇస్తుంది. శరీరం ఎరుపు ఛాయ పొందటానికి జీవన్ టోన్‌తో టొమాటోలు తీసుకోనండి. ఆరోగ్యవంతులకు కూడ జీవన్ టోన్ మంచిది. జీవన్ టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంతశరీరవ్యాయామం చెయ్యటుం మంచిది. లేకపోతే మీ శరీరంఅనవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు, బలిష్టత చేరినవెంటనే జీవన్ టోన్ సేవించడంమానండి. స్త్రీలు బహిష్టు కాలంలో తీసుకోనకూడదు.

వెల : 450 గ్రాములు రు. 10/- వి. పి. పి. కి వ్రాయండి

JOTHI HOSPITAL,
P. B. No. 1413, 32, V. N. Road, MADRAS - 17.
Resident Doctor : Dr. DAMODARAM, M. A. I. A. D. S.

...దిపోయి, సెక్స్ మార్చేసి సార్ అన్నందుకు తర్వాత సిగ్గుపడ్డాడు.) మెడదిగిపోయాడు.

ముందు మాధవి అందంగురించి ఆలోచించాడు అన్ని తిట్లూ తిని. అసిణ్ని చిడిమి దీపం పెట్టుకోవచ్చు. చిన్నముక్క తన ముక్కుకి తగిలించుకోవచ్చు. (కాకి ముక్కుకి దొండపండు నానుడి) నలిపి జేబులో పెట్టుకోవచ్చు. లేదా ఆమె అందం తాలూకు ఎసెన్స్ లాగేసి వంటికి పులుముకొని అఘ్రాణిస్తే? కాని... కాని ఆ అందం వెనుక అలాంటి ఆగ్రహం వుందేమిటి చెప్మా? రేప్పొద్దున తనకి రాబోయే అరుణ కూడా ఇలా ఒక నెల అద్దె ఆలస్యంచేస్తే "వాట్ ఫాదర్-ఏమిటయ్యా?" అని మీద ఆక్సేషియన్లా పడుతుందా? (అసలు అరుణకు తనెందుకు అద్దెవ్వాలి అని మల్లయ్య ఆ క్షణంలో అనుకోలేదు. కారణం : అరుణనీ మాధవినీ అతను కలగా పులగంగా ఆలోచిస్తున్నాడు) ఆవిడ నిజంగా తనమీద పడితే భరించి యిప్పట్లా వూరుకోగలడా? భరింపబడే భార్యకింత దండ కావరమా అని పెద్ద పద్యం పాడడూ సినిమాలో లాగ?

మర్నాడు తల తాకట్టుపెట్టి డబ్బు అప్పుతీసుక రావాలని తలని చేతిలో పట్టుకుని వూరంతా తిరిగాడు. తల ఎవరూ తాకట్టుపెట్టుకోమంతే, మొత్తం తననే తాకట్టు పెట్టేసి, ఆ నెల వసూల్రాయుడి ముఖం మీద కొట్టాడు కొట్టాక



అనుకున్నాడు. మాధవీలతాదేవి అంత శ్రీమంతురాలు కదా, ముప్పై రూపాయల కోసం ముఖం చూసుకుని మగాడి ముఖం మీద అంతలేసి మాట లెందుకండా అనుకున్నాడు. పోనీ నువ్వన్నా అలా కసురుకోకు అరుణా! గౌరవం పోతుంది నీ మీద అనుకున్నాడు. అరుణను తలచుకోగానే గప్పున మాధవి కళ్ళముందు కనిపించింది. సరే ఆ ముఖమే అరుణదని అనుకొని గాల్లోనే 'యూ సిల్లీ స్వీట్ హార్ట్' అంటూ ముద్దు పెట్టుకున్నాడు.

మరునాటి రాత్రి మాధవి కిటికీలో యిచ్చే ఫ్రీవ్యూ ఏంగిల్ అఫ్ ఎలివేషన్ కాస్త ముందుకి జరిగి ట్రిగోనమెట్రీలో సైన్ థీటా అయింది. అది మొదలు ఫుళ్ళా మల్లయ్య గుండెల్లో ఎల్ బై టి స్క్వేర్ ఈజ్ ఈక్వల్ టు కాన్‌స్టెంట్ అయి లోలకం మాదిరి అయింది.

మల్లయ్య ప్రమోషన్నొస్తాయని బి.కాం. పరీక్షలకు కట్టాడు. పరీక్షలు దగ్గరకి రావటంవల్ల స్టడీస్ కాస్త విగరస్‌గా మొదలు పెట్టాడు. ద్వారానికి అడ్డంగా చాప వేసకుని, తలవేపున కరెంట్ కట్‌వల్ల పదిహేను వాట్ల బల్బును మాత్రం పెట్టుకుని పుస్తకాలతో కుస్తీ పడుతున్నాడు. ఉండీ ఉడిగి కాస్త కళ్ళు ముప్పై అయిదు డిగ్రీలు తిప్పితే కిటికీలోనించి సైడ్ ఎలివేషన్ కనిపిస్తుంది. కాని కిటికీ లోపల ఎవరూ కనిపించక పోవడం మల్లయ్యకు బాధగానే వుండేది.

ఒకనాడు సరిగ్గా పన్నెండు గంటలకు అనవాయితీగా లైట్లు ఆరిపోయాయి. మల్లయ్య కొవ్వొత్తి వెలిగించి మరి కాస్సేపు చదువుకొని చదువెత్తి పెట్టేస్తున్నాడు. అంతలో పైనించి పిలుపు వినిపించింది. అటువేపు చూశాడు. కిటికీ దగ్గర తెల్లని ఆకారం కనిపించింది. బహుశః మాధవి దేమో!

'నేనాండి?' అన్నాడు.

“ఆఁ ... ఒకసారి ఆ కొవ్వొత్తి యిలా తీసుకు వస్తావా?” తియ్యని మాటలు వినిపించాయి.

దులుపుకొని ముఖం తుడుచుకొని తల మరోసారి దువ్వుకుని, అద్దం చూసుకొని కొవ్వొత్తి తీసుకొని పైకి వెళ్ళాడు.

“అదక్కడ పెట్టు. ఖర్మ! సమయానికి లైట్లు పోయాయి” మాధవి అంది ముద్దు ముద్దు తెలుగులో.

మల్లయ్య కొవ్వొత్తి టేబుల్ మీద పెట్టాడు. టేబుల్ మీద రెండు సీసాలున్నాయి. ఒక గ్లాసుకి సగానికి ఏదో రంగుద్రవం వుంది. వంగగానే అదోలా వాసనకొట్టింది. బ్రాందీలా వుంది; బహుశః ఆవిడ భర్తగారు సేవిస్తున్నారేమో అనుకున్నాడు.

“అబ్బ! ఆ గ్లాసిలా అందుకుంటావా?” అంది మాధవి పరుపు మీద వళ్ళు విరుచుకుంటూ.

“ఏం గ్లాసండి?”

“అదేనయ్యా టేబుల్ మీదుంది.”

గ్లాసు తీసుకెళ్ళి ఆమెకిచ్చాడు. ఆమె గడగడ తాగేసింది. మల్లయ్య దడదడ వణికిపోయాడు. ఏమిటి! ఆడవాళ్ళు తాగుతారా? అదీ మగాడెదురుగా? ఇంగ్లీషు సినిమా ఎంగిలి ముద్దులే కాకుండా వాళ్ళల్లా ఆచార వ్యవహారాలు కూడానా!

“నీ పేరేమిటయ్యా?”

“మల్లయ్య అంటారండి”

“ఎవరంటారండి?”

“మా వాళ్ళండి.”

“అంటే, మీ ఆవిడ కూడానా?”

“నా కింకా పెళ్ళి కాలేదండి.”

“పూర్ క్రీచర్! పెళ్ళి కాకుండా బ్రతికేస్తున్నావా?”

ఆవిడ సానుభూతి ప్రశ్న అర్థం కాక తెల్లగా తెల్లమొహం వేశాడు నల్లని మల్లయ్య. దేభ్యంలా నిలబడి చూస్తున్న మల్లయ్య దగ్గర కొచ్చిందావిడ:

“రాకెన్‌రోల్ నీ కిష్టమేనా?”

తలూపాడు ఏవన్లేక.

ఆమె వెళ్ళి అలమారాలోనించి ట్రాన్సిస్టర్ టేప్ రికార్డరు తీసింది. ఆన్ చేసింది.

---

* కొత్త తెలుగుమాష్టారు పాఠం చెబుతున్నాడు. బోరుకొట్టి ఒక్కొక్కళ్ళూ జారుకుంటున్నారు. చివరికి ఒక కుర్రాడుమాత్రం మిగిలాడు. మేష్టరు, ఆ కుర్రాణ్ణి మెచ్చుకుని “నువ్వు తప్పకుండా మినిష్టరువవుతావు ...” అంటూ మొదలెట్టాడు.

“నేనూ పోదునుగాని ... మీ చేతిలో పుస్తకం నాది” అన్నాడు.

* “కారంలో కూర ఎక్కువయింది” అన్నాడు మొగుడు పరాగ్గా.

“అక్కడికీ ఎక్కువే వేశాను సుమాండి” అంది పెళ్లాం చిరాగ్గా.

"డాన్స్ చెయ్యగలవా ?"

"రాదండి."

"నేర్పుతా, రా" అని చెయ్యి పట్టుకుంది. అడుగులు వేయమంది. వేశాడు. నిషాతో ఆవిడ అడుగులు తడబడుతూంటే ఖుషీ తో అతని హృదయం లయ తప్పింది. మొదట్లో భయంతో ముచ్చెమటలు పోశాయి.

"ఏవండీ ?" అన్నాడు

"ఉఁ?"

"గప్పున లైట్లు వచ్చేస్తేనో ?"

"రావు. ఇలాంటి సమయాలు ఎలాంటివో ఎలక్ట్రిసిటీ బోర్డువారికి తెలుసున్లే."

కాసేపు గెంతారు. మల్లయ్యకు హుషా రొచ్చింది. చేతుల్లో సన్నని ఉల్లాభాల్లో మల్లెపూవులాంటి మదాలస. ఊహించలేని స్వర్గం హృదయం మీద పరవళ్ళు తొక్కుతోంది. కలలో కూడా అనుకోని కౌగిలి. కరిగిపోయాడు.

"మీ శ్రీవారు లేరా ?"

"లేదు."

ఏకవచన ప్రయోగానికి ఝడుసుకున్నాడు.



"ఎక్కడికి వెళ్ళారు ?"

"ఏట్లోకి."

"పాపం !"

"జాలిచూపించకు. వో త్రి ఇడియట్. వారమయింది. ఎక్కడికో పోయాడు. బహుశః రాక్ కాసిల్ లోనో, రిట్జ్ లోనో దొర్లుతూ వుంటాడు. నువ్వే చెప్పు మలాయ్! నాకు మాత్రం డాన్స్ చెయ్యాలనీ, సరదాగా తిరగాలనీ, సినిమాలు చూడాలనీ వుండదూ ? కట్టుకున్న మొగుడు కొంపలో వుండకపోతే నేనెలా చావను? ఒకటా రెండా – పదేళ్ళ నుంచీ ఇదే తంతు. నన్ను ఈ లంకంత కొంపలో వదిలేసి తను వానా తిరుగుళ్ళూ తిరుగుతాడు. పోనీ వచ్చినాడయినా సరిగా వుంటాడా అంటే వేట్ సిక్స్టీనైన్ మస్తుగా తాగి మూల గదిలో మూలుగుతాడు. ఎప్పుడన్నా కోపం వచ్చి గట్టిగా అంటే నన్నూ వేట్ సిక్స్టీనైన్ తాగమంటాడు ఫూల్. తాగితే, పోయిన పేరడైస్ వస్తుందా?"

టేప్ పూర్తయి సంగీతం ఆగింది.

"మర్నేనిక ఆడలేను. మత్తుగా వుంది. నిద్రపోతా."

"సరే"

ఆమె పక్క మీద వాలిపోయింది.

"ఇంత రాత్రప్పుడు కిందికేం వెళతావ్ ? ఇక్కడే పడుకో కూడదా మలాయ్ ?"



"ఎక్కడ పడుకోవాలి? రెండో బెడ్ అయినా లేదే!" అన్నాడు మల్లయ్య కాస్త హుషారుగానే.

"పిచ్చివాడా! రెండో బెడ్ ఎందుకోయ్. ఇక్కడే పడుకో" అని చేతులు పట్టుకుని లాగింది.

ఏ లోకంలో వున్నాడో, ఏం చేస్తున్నాడో వూహించుకోలేని అనుభూతులు మల్లయ్యను చుట్టుముట్టి వూపిరి సలపనివ్వకుండా మూడు గంటలు ఎక్కడికో తీసుకుపోయాయి అంతలోనే జాలిలేని కోడి తొలిఝాము కూత కూసింది.

మల్లయ్య కంగారు పడుతూ లేచిపోయాడు. బట్టలు వేసుకుంటూ స్పృహలేని ఆ సుకుమారిని వెయ్యోసారి ముద్దు పెట్టుకుని విడవలేక విడవలేక [illegible]ండికి వెళ్ళిపోయాడు.

తన గుహలోకి వెళ్ళిన చాలసేపటికి గాని అతను తేరుకోలేకపోయాడు. తేరుకున్నాక భయం, వణుకు, అసహ్యం పుట్టుకొచ్చాయి. అంత శ్రీమంతురాలు, అంత అందకత్తె తనను కాంక్షించడమేమిటనుకొని కాసేపు ఆశ్చర్యపోయాడు. కాసేపు అసహ్యించుకున్నాడు.

రేపు తను పెళ్ళి చేసుకోబోయే రెండుజడల అరుణకూడా తాగి తను లేని సమయంలో యిలా పరపురుషుణ్ణి తన సొంతం చేసేసుకుంటే తను భరించగలడా? ఈ ఘటన మాధవి భర్తకు తెలీదు గాబట్టి ఆమె నతడు మహా పతివ్రతగానే భావించుకుంటూంటాడు. తనకి కూడా అరుణ జీవిత రహస్యాలు తెలీకపోతే అరుణని మహా పవిత్రంగానే వూహించుకొంటాడు. తెలిసిన మరుక్షణం ఏం చేస్తాడు? చంపేస్తాడు. వాడి రక్తం తాగుతాడు. మాధవి మొగుడికి తన గురించి తెలిసిపోతే అతను కూడా తన రక్తం తాగవచ్చుగా? ఇంత బ్రతుకూ బ్రతికి చివరికి యిలాంటి చావు చావాలా? ఇంకా తనకి ఎంత జీవిత ముంది? అరుణతో కాపరం పెట్టాలి. పిల్లల్ని కనాలి. అలా అలా ఏవో ఏవో లోకాలకి పోవాలి. ఇంత కార్యక్రమం వుండగా అర్ధంతరంగా చావడమేమిటి? చావకూడదు అనుకున్నాడు. అయితే ఏమిటి వుపాయం? అక్కణ్ణుంచి మకాం మార్చేసేనో? దిక్కుమాలిన వూళ్లో కావాలనుకున్నప్పుడు అద్దె కొంపలు దొరికి చావవు కదా?

మళ్ళీ ఆలోచించాడు: మాధవి తన నెందుకు కాంక్షించింది? తను అందగాడు కాదే! పెద్ద హోదా, డబ్బు, ఉద్యోగం లేవే! గొప్ప మేధావీ, అడ్వెంచరస్ లైఫ్ కాదే! మరి తనలో ఏమిటి చూసి పిలిచింది? తన భర్త తనని అలక్ష్యం చేస్తున్నాడనే కసివల్ల పిలిచిందా? దేహంలో దాహం తీరకపోతే ప్రతి ఆడదీ యిలానే తెగిస్తుందా? (అరుణని తను పెళ్ళయ్యాక చచ్చినా విడిచిపెట్టి వుండకూడదు.)

మళ్ళీ అనుమానించాడు. ఒకనాడు యిలా తనని పిలచిన మాధవి యిహ నుంచి రోజూ యిలానే పిలుస్తూ వుంటుందా?

"వదు వద్దు వద్దు" అని గట్టిగా పదిసార్లు అనుకుని చీకటి పడుతూండగా అనుకున్నాడు: ఇవాళ కూడా లైట్లు ఆరిపోయి, ఆమె పిలుస్తే ఎంతబాగుణ్ణు అనుకున్నాడు మెల్లగా. ఛ! పిలవకూడదు. ఛ! ఛ! పిలవాలి పిలవాలి. ఛ ఛ ఛ! పిలచినా వెళ్ళకూడదు ... వెళ్ళాలి! వెళ్ళాలి! వెళ్ళాలి!

కాని ఆ రాత్రి లైట్లు ఆరనూ లేదు. ఆమె పిలవనూలేదు. కాని ఏవో మాటలు, మగ గొంతుక వినిపించాయి. మధ్య మల్లయ్యకు మాత్రం రాత్రంతా జాగరణయింది. తిట్టుకున్నాడు. మరి కాసేపు ఉడుక్కున్నాడు

ఎప్పుడో తెలతెల వారుతున్నప్పుడు నిద్రపట్టింది. మెలుకువ వచ్చేసరికి తొమ్మిదయింది. గబగబ స్నానం గట్రా చేసి గుడ్డలు వేసుకుని ఆఫీసుకి బయలుదేరాడు. బయలుదేరుతూ వుండగా మాధవి నౌకరు ఎదురై "అమ్మగారు మిమ్మల్ని పిలుస్తున్నారు సార్" అని కబురు చెప్పాడు. "ఛ! నేన్రానుపో" అనాలనుకొని అన్లేక "అన్నట్టు రాత్రి అయ్యగారు వచ్చారేమిట్రా?" అన్నాడు. వాడు రాలేదన్నాడు. అయితే రాత్రి వినిపించిన మగగొంతు? ఎంతైనా అసహ్యం వేసింది. కోపం వచ్చింది. వెళ్ళగూడదనుకుంటూనే వెనక్కి తిరిగాడు. తిరుగుతూ అనుకున్నాడు: "పోన్లే! ఈవేళ ఒక్క రోజూ షార్ట్ లీవ్ పెట్టేస్తా" అని.

మాధవి గదిలోకి వెళ్ళాడు. గదిలో మాధవి లేదు. వెళ్ళి పరుపు మీద కూర్చున్నాడు. షర్ట్ బటన్ ఒకటి విప్పి ఫేన్ ఆన్ చేశాడు. మాధవి వచ్చేసరికి మాధవుళ్ళా పడుకొని పోజు పెట్టాలనుకున్నాడు.

అంతలోనే మాధవి బాత్ రూమ్‌లోనించి వచ్చింది. తలంటి స్నానం చేసినట్టుంది. బలే ముద్దుగా వుంది. వంటిమీద సన్నని నైలాన్ గౌను పాదాలవరకూ వుంది. టర్కిష్ టవల్ ఒక భుజంమీద వుంది. కళ్లు బాగా ఎర్రగా వున్నాయి. రాత్రి బాగా వేట్ సిక్స్టీనైన్ పట్టేసి వుంటుంది ఇంకా గీర వదల్లేదనుకున్నాడు. నవ్వుకుంటూ లేచి ఆమె ఎదురుగా వెళ్ళాడు. "ఎంత అందముగా వుంటివి మాధవీ" అని అమాంతంగా కావలించుకోవాలని దగ్గరగా వెళ్లాడు. అంతే! చెంప ఛెళ్లుమంది. మల్లయ్య నోరు మాయల ఫకీరుండే గుహలా తెరుచుకుపోయింది. అందులో మంటలు లేవు. మంచు గడ్డలా గడ్డకట్టుకుపోయాడు. ఆమె వెళ్ళి చప్పున తలుపులు వేసేసింది. టేబుల్ మీద నున్న హంటర్ తీసు

సైకిలు జీవితాంతం
ఉపయోగపడుతుంది
హెర్క్యులిస్ మీ సొత్తుకు
మంచి విలువైనది

విశిష్టమైన రకము, మితమైన
వెలతో హెర్క్యులిస్ బైసికిళ్ళలో
ఆదర్శమైనది. ఎంతమాత్రము
ఆశ్చర్యము లేదు. ప్రపంచమంతటా
135 దేశాలలో ఎక్కువగా
అందరూ వాడేదే ఇది.
సౌత్ ఈస్ట్ ఏషియాలో మద్రాసు
నందు మంచి సాధన సదుపాయాలు
కలిగిన పెద్ద సైకిల్ ఫ్యాక్టరీలో
అంతర్జాతీయపు అర్హతలకు
అనుగుణ్యంగా
తయారుచేయబడింది.
హెర్క్యులిస్ ప్రపంచంలో పెద్ద
సైకిళ్ళ ఉత్పత్తిదారులైన ట్యూబ్
ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్,
యు.కె. వారి సౌజన్యంతో
ఖచ్చితముగా నిర్మింపబడినది.

® హెర్క్యులిస్-
ఒక్క సైకిలే
కాదు జీవితకాలపు నేస్తము

ఇప్పుడు హెర్క్యులిస్ కొన్నాడు
"హెర్క్యులిస్ కొనడానికి కష్టపడి కూడ బెట్టాను...
ఆ 'హ' ఎంత మంచి పెట్టుబడి! ఎప్పుడూ ఇంట్లో
నమ్మకమైన భాగస్వామి.



వెల, విశిష్టత బలిష్టత, మన్నిక అందము-అన్నింటి-
లోను హెర్క్యులిస్ సొమ్ముకు మంచి విలువైనది

® ది హెర్క్యులిస్ సైకిల్ మరియు మోటర్ కంపెనీ లిమిటెడ్
యు.కె. వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కులు. ఇండియాలో తయారీ:
టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53
ప్రొప్రైటర్లు: ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా
లిమిటెడ్, మద్రాసు-1. ఉపయోగించుటకు లైసెన్సు పొందింపబడినది.
చిన్న మొత్తముల సేకరణలలో ఆదా చేయండి

TIC/H/3822 4th

కుంది. గొడ్డుని బాదినట్లు గొడ్డులా బాదింది. గొడ్డు అయితే బాధకి అరిచి వుండేది. కాని ఈ మాట లొచ్చిన గొడ్డుమాత్రం "ఛస్తున్నాను తల్లీ" అనన్నా అన్లేక పోయింది. అతనికి అంతర్జాతీయ భాష, రాష్ట్ర భాష, మాతృభాషలు తెలుసు. అయినా ఆ క్షణాన అన్నీ సమ్మె చేశాయి. పోనీ ఆది మానవుడు అరచినట్లు అరవా లనుకున్నాడు. కాని బయటువున్న సర్వెంట్లు వొచ్చి ఎముక లేరేస్తారని భయం. అరవ లేక, బాధకి తాళలేక కిందపడి దొర్లాడు. బాది బాది యిహా వోపిక లేక హంటర్ కింద పారేసి,

"యూ ఇడియట్, స్కౌండ్రల్, స్వయిన్, డర్టీ పిగ్" అని ఏడుటు సోఫాలో కూలబడింది.

అసలింతకూ ఆ అంగన తనని ఎందుకలా బాదిందో మల్లయ్యకు అర్థం కాలేదు. నిన్నరాత్రి తనేగా పిలచింది? తన తప్పేముంది? నిషా విరిగాక అసలు విషయం గుర్తించి తన పాతివ్రత్యం మంటగలిసిపోయిం దని కసెత్తిపోయిందా? అలా అయితే రాత్రి వచ్చిన వాడు?

అలా యేడుస్తూ ఆలోచిస్తూ నేలమీద అతనూ, కోపంతో నిలువెల్లా వణికిపోతూ సోఫా మీద ఆమే చాలాసేపు సైలెంట్ పిక్చ ర్లయ్యారు. తర్వాత ముందుగా తేరు కున్న దావిడే!

"లే, బుద్ధిగా మసలుకో... ఇలాంటి పొరపా టెప్పుడూ చేయకు" అని లేచిపోతూ తువాల్తో ముఖం తుడుచుకుంది.

నా పొరపా టేవిటండీ అనాలని అన్లేక కుంటుతూ లేచి నిలబడ్డాడు.

"ఆ అడుక్కుతినే అండర్వేర్ తీసుకుపో" అంది.

మల్లయ్య చుట్టూ చూశాడు. మంచం కింద మొన్నరాత్రి పొర పాటున వదిలేసిన అండర్‌వెయ్యా నెంబర్ ముతకగుడ్డ అండర్వేర్ ముఖం చాటేసుకుని నవ్వింది జాలిగా!

'యూఫోమ్ మేట్రెస్ స్ప్రింగ్ మంచం కింద నైలాన్ అండర్వేర్ వుండాలిగాని ఇలాంటి చవక ముతక గుడ్డలు వదిలేస్తుంటే ఇక్కడికి లక్షాధికారులు వస్తూ పోతూ వుంటారు. పొరపాటు కాదా?' అనాలనుకున్న అండర్వేర్ భాషరాక వూరుకుంది.

మల్లయ్య దాన్ని తీసుకుని బయటకు అడుగులు వేశాడు. వేట్ సిక్స్టీనైన్ నిషా యిప్పుడు అతన్లో వచ్చింది. వళ్ళంతా తేలికై తూలి పోయింది. కాళ్ళు కదవలేక తూలి జారి పడిపోయాడు మెట్లమీద. జారిపోతూ ఏడ్చాడు:

"మాధవారుణా! భర్తను హింసించావ్! నిన్ను భగవంతుడు క్షమించడు సుమా!"

***